REGISTERED No. 1118.

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౦ Vol. 20

చెన్నపట్టణము 1933-వ సం॥ జూలై నెల 20-వ తేది గురువారము
(శ్రీముఖనామసంవత్సరము ఆషాఢమాస బహుళ త్రయోదశి)
MADRAS THURSDAY 20th JULY 1933.

సంచిక ౯౪ No. 94

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	మాదుగూనివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

పత్రికన్నీవారివ్వాగా తీసికొనువారికి నెల 1-8 రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సరచందా	4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కిన చందాల కంటెను

సంవత్సరాదినంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక ,,	1 0 0
చందాదారులు కానివారికి	2 0 0
నంచికల సంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-8	0 6 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6 0 0
అర్ధసంవత్సర చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

మోహినీ తైలము

6 తులం నూనెగల సీసా 1-8 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము చేయు విద్యార్థులు, లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహనాలావణ్యములకు ప్రాణనుకరులను మనోహరముగ తెంచి కాపాడును. ఈ తైలమునందుగల రసము జీయమను సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారు చేయించి పోగొట్టలి సీసాల నిక్కడనుంచి మెప్పు బడసి యున్నాము. జీయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలిసికొనగలరు.

అమృతాంజనం డిపో
బొంబయి — మదరాసు

అమృతాంజనము

అనగా నేమి?

తలనొప్పులనివారిణి
మరియు
దగ్గు, జలుబు, పార్శ్వనొప్పులు, వాపు, దురద, బెణుకు మొదలైన వాటికి అద్భుతనివారిణి.

మైసూరుసహా మద్రాసు రాజధానికి యేజంట్లు:—
ఏ. బి. పారక్,
చైనాబజారు రోడు, మద్రాసు.

GANESAN Publications See Page 4

సుందరమగు వెండి సామానులకు
శ్రీలక్ష్మీజ్యూయెలరి కంపెని,
ఎన్నేని లక్ష్మీనారాయణచౌదరి
ప్రొప్రైటరు, బెజవాడ. 3

గనోరియా స్పెసిఫిక్
"కాంతవర్" తీవ్రమైనను, లేక దీర్ఘకాలము నుండియున్నదైనను గనోరియా మూడు రోజులలో పూర్తిగా కుదురగలదు. వెల రూ 1-12-0 వి. పి. తో,
Redkar Agency, (A. P.), Bombay.

ఉచితము! శోధనకు! 5 ప్రశ్నలు.
(1) భక్తకుండజీవితము రు. 0-6-0
(2) శ్రీ సోమనాథ శేఖరశాస్త్రము ,, 0-8-0
ఈ 2 పుస్తకములను కొనువారలకు వారు కోరిన 5 ప్రశ్నలకు జవాబులు వ్రాసి బహుమానముగా రూపాయి పంపినచో ఖర్చులు భరించి పంపుదుము. వి పి. కోరిన ఖర్చులు మీరే పెట్టుకొనవలయును. జాబు వ్రాయువేళ వ్రాయవలయును.
వి. సోమనాథశర్మ,
అంజనాలయం, కాకినాడ.

మదనకామేశ్వరలేహ్యం
బలహీనులపాలిటి సంజీవి. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బిలు చాలును. 20 తులముల డబ్బి రు. 1—4—0. వి. పి. ఖర్చులు ప్రత్యేకము. క్యాట్లాగు ఉచితము.
వి. సి. ఏ. అండు కో.,
1 ఆయుర్వేదసమాజం,
పెరిదేపి— (నెల్లూరుజిల్లా.)

సహకార విజయము
౧. నేటి సంఘ స్థితిని వివరించు నవీన నాటకము వెల రు. ౦-౧౨-౦
వీరమతి
౨. రాజపుత్ర రమణీరత్నము శౌర్య సాహసములు తెలుపు చరిత్రనాటకము రు. ౦-౧౨-౦
3. బాలవితంతు విలాపము బాలిపద్యములు రు. ౦-౫-౦
౪. నిరుద్ధభారతము అస్పృశ్యత లేదని నిరూపించుగొప్ప ప్రమాణ గ్రంథము రు. ౦-౫-౦
౫. చమత్కార చంద్రిక } చమత్కార శృంగార హాస్యవినోద పద్యములు. రు. ౦-౨-౦
౬. ఆనందచంద్రిక రు. ౦-౨-౦
౭. సాధుసంజీవనము. భక్తిరస భరితము. భక్తచింతామణివలె అన్నిమతములవారికి ఉపయోగించును. రు. ౦-౬-౦
మంగిపూడి వేంకటశర్మ,
తణుకు ప. గోదావరి.

మీకు సంతృప్తికలుగజేయు సిరా యిదిగో
నీల్ — కాల్
ఫౌంటెన్ కలములకు, శాశ్వత రికార్డులకు ప్రశస్తము
శుద్ధస్వదేశి గాంధిపుహాత్ముని ప్రశంస బడసినది.
అనేక బంగారు పతకములను పొందినది.
1, 2, 4, 12, 24 ఔన్సులు. బ్లూబ్లాక్, ఎరుపు, ఊదా, ఆకుపచ్చ, నీలము.
నీల్ — కాల్ నే కోరుడు
ఆంధ్రకళాపరిషత్తు, తెనాలి.

గాంధీజీ నియమించిన హరిజనబాలుడు!
స్వశక్తి లేకనేగదా త్రప్పిపోయెను.
హరిజనులకు స్వశక్తి కావలెనన్న అస్పృశ్యతానివారణ ప్రబోధము చేయవలెనన్న
ఆరుకోట్ల తిరుగుబాటు (వెల ప్రతి 0—4—0)
(ఒక్కసారి చదువుడు)
హరిజనులచే స్థాపింపబడి, శ్రీ దేశోద్ధారకునిచే ఫౌండేషన్ వేయబడి, హరిజనోద్ధారణకు యెంతయు కృషి సలుపుచున్న హరిజనసంస్థకు మీరు చేయూత నొసంగుట మీ కనీసధర్మము.
(10 ప్రతులు రు 2—0—0 లు. పోస్టేజీ వేరు) వలయువారు:—
హరిజనాశ్రమం, పొన్నమండ, (తూర్పుగోదావరి)

భారతి సచిత్ర మాసపత్రిక
ప్రతిచాంద్రమాసాదిని ప్రచురింపఁబడును.
ప్రతి సంచికయందును 3, ౪ వర్ణచిత్రములు ఇతరచిత్రములు నుండును. చందా సం॥౧-౫ రూ.6-0-0. విడిపత్రిక వెల రూ.0-8-0. మాదిరిపత్రిక అణాలు 0-8-0, స్టాంపులను పంపిననే పంపబడును. ఉచితముగ పంపబడదు. మాదిరిపత్రిక తెప్పించుకొన్నతర్వాత చందాదార్లుగ చేరువారు ఆ సొమ్మును మినహాయించగాని తక్కినసొమ్ము మాత్రము పంపవచ్చును.
మేనేజరు, "భారతి" తపాలపెట్టె నెంబరు 212, మదరాసు.

మిక్కిలి
యుత్సాహమునకు
బలమునకు
అశ్వన్
శ్రేష్ఠమైన బలవర్ధకాహారము
మద్రాసుఏజెంట్లు:—
యన్. దేశాయిగౌండర్ అండ్ కో.,
రిటైలియిలు పోరూము,
చైనాబజారురోడు, మదరాసు.
రాజుగారిప్రతిమకు యెదురుగా.
BENGAL CHEMICAL CALCUTTA.

రైతు - రాజ్యాంగ నిర్మాణ సంఘము.
గ్రంథకర్త-సర్ డేనియల్ హేమిల్టన్.
అనువాదకులు-కల్లూరి చంద్రమౌళిగారు, బి. యస్. సి. (ఎబర్డిన్)
కర్షకోద్ధరణమునకు కామధేనువు. ఆంధ్ర రైతు బాగుపడు సర్వ మార్గములిందు గలవు. కొలది ప్రతులు మాత్రమే. త్వరపడుడు. వెల రు. 1-0-0.
చిరునామా:—కల్లూరి చంద్రమౌళిగారు,
పోస్టరు పోస్టు, (via) తెనాలి, గుంటూరుజిల్లా.

THE FEDERAL INDIA ASSURANCE CO., LTD.
Head office:—BURN BASTION ROAD, DELHI,
Chairman:—SHREE BHAI PARMANAND JEE, M.A., M.L.A.
UNIQUE PLANS Prompt settlement of Claims, Liberal and Heriditary Commission to Agents
WANTED—Respectable gentlemen and ladies of influence and intigrity capable of producing very good business to work as agents throughout the Madras Presidency—Cochin, Travancore, and Mysore, etc., on most liberal terms of pay or commission or both.
For further particulars please apply to:—
Messrs. P. K. RAU & SONS,
Special Representatives
No. 7 WOODS ROAD, MOUNT ROAD, MADRAS.

ప్రశస్తమైనవి, నమ్మకమైనవి, గుణకరమైనవి (3)
ఆయుర్వేదౌషధములుఎచ్చటలభించును?
Consulting Physician:— భీమగ్వర జేటూరి శంకరశాస్త్రి, ఎ. ఎం. ఎ. సి.
చిరునామా:—ఆరర్షసాయనశాల, ముక్త్యాల (కృష్ణాజిల్లా)

ఆంధ్రవిజ్ఞానసర్వస్వము
(రెండవ ముద్రణము)
మొదటి సంపుటము
ఇందు 'అ' నుండి 'అధ్వర్య' వఱకు గల నాలుగువందల పదములకు సంబంధించిన విషయములు చక్కగా వివరింపబడినవి. అదంముగ ముద్రితములయిన రంగుల బొమ్మలు ఎనిమిది, సాదాబొమ్మలు ౧౨౫ ఉన్నవి.
డెమ్మి నాలుగుపుటలసైజున ౬౦౦ పుటలు, మేలైనకాగితము. బంగారుజేకు చెక్కడపు అచ్చుకట్టు, పేరు మొదలయినవి కల చక్కని స్వదేశపు తోలుబైండు.
వెల పది రూపాయలు మాత్రము. తపాలు లేక, రైలు కర్చులు ప్రత్యేకము. తపాలు వ్యయము ఒకటిన్నర రూపాయి. రైలుద్వారా అయిన, ఖర్చు దూరమును బట్టి ఎచ్చును, తగ్గనువచ్చును. రు ౧౧-౮-౦ మణిఆర్డరుద్వారా పంపినవారికి పుస్తకము రిజస్టరు తపాలుద్వారా పంపబడును. వి. పి. గా పంపగోరువారు అయిదు రూపాయలు అడ్వాన్సు పంపవలెను. చిరునామ (అడ్రెసు) స్పష్టముగా వ్రాయవలెను. రైలుద్వారా పంపగోరువారు తమగ్రామమునకు దగ్గరనుండు స్టేషన్ పేరు తెలుపవలెను.
మేనేజరు,
ఆంధ్రవిజ్ఞానసర్వస్వ కార్యాలయము,
నెంబరు 7, తంబుచెట్టివీధి, మదరాసు.

జ్యోతిస్సాముద్రిక ఫలములు
మీయొక్క జనన తేది, జననకాలఘడియలు గాని, లేక మీయొక్క రెండు అరచేతులను స్పష్టముగా కనబడునట్లు ముద్రలువేసి అబిగాని మాకు పంపించినచో మీ యొక్క 12 భావఫలములు అనగా రూపలక్షణములు, ఆయుర్భాగ్యములు, కళత్రము, సంతానము, ఉద్యోగము, జీవనము మొదలగు ఫలము లన్నియు నిక్కరమైన శాస్త్ర ప్రమాణములతో వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపుదును. మూడువారీగా 1 సం॥ర ఫలమునకు రు 1-4-0 లు అగును. 1
ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురం.
కొత్తపేటపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.



ప్రెస్టో-లైట్ బ్యాటరీ
చాలశ్రేష్ఠమై, దీర్ఘకాలము మన్నును
శ్రీధర్ అండ్ కో.,
మౌంటు రోడ్డు, మద్రాసు.

నెలకి రు 20-12-0 చొ॥
25 సం॥ వానికి రు 9,500 లు
55వ సం॥ మరణాంతరముగాని లేక మరణాంతరముగాని సమకూర్చును. నీభవిష్యతు దిగువకంపెనీవారివద్ద భద్రముగా నుండును.
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
౫౩, ఎర్రబాలుచెట్టివీధి, మద్రాసు.
చీఫ్ ఏజంట్లు:—టి. వి. రాఘవయ్య, బెజవాడ.

పదునాలువ ఆంధ్రరాష్ట్రీయ విశ్వబ్రాహ్మణ మహాసభ

సభావివరములు

చీరాల, జూలై 16:—

అఖిలభారతీయ విశ్వకర్మోద్ధారకసంఘము (ది ఆల్ ఇండియా విశ్వకర్మక్ లిబరల్ ఫెడరేషన్) యొక్క పదునాలవ ఆంధ్రరాష్ట్రీయ విశ్వబ్రాహ్మణ మహాసభ, ఆన 1933 సం॥ రము జూలై నెల 9 వ తేది ఆదివారము ఉదయము 10 గంటలకు గుంటూరు జిల్లా బాపట్లతాలూకా చీరాలయందలి పురపౌరశుద్ధ్య విచారణసంఘము వారి బాలికాపాఠశాలా భవనములో పడమటిగోదావరిజిల్లా యేలూరునివాసులును జిల్లాబోర్డుతాలూకాబోర్డు టెంపరెన్స కమిటీల పూర్వపుసభ్యులును, అఖిలభారతీయ విశ్వకర్మోద్ధారక సంఘముయొక్క యావజ్జీవ గౌరవ కార్యదర్శులునగు బ్రహ్మశ్రీ పట్నాలగోపాలస్వామి ఆచార్యులుగారి సుప్రసిద్ధాధ్యక్షతక్రింద మిక్కిలి జయప్రదముగా సమావేశమైనది.

సభాసమావేశమునకు బూర్వమందు అధ్యక్షులుగ వరింపబడిన బ్రహ్మశ్రీ గోపాలస్వామి ఆచార్యులుగారిని, ఆహ్వానసంఘ గౌరవాధ్యక్షులగు బ్రహ్మశ్రీ కడలి అప్పలాచార్యులుగారిని అఖిలభారతీయ విశ్వకర్మోద్ధారక సంఘముయొక్క కార్యనిర్వాహక సంఘసభాపతులును తత్ప్రధాన ధర్మాధికారులును' నానాకవిసార్వ భౌమ శిరఃపాదపీఠ బిరుదవిఖ్యాతులునగు బ్రహ్మశ్రీ ఆంధ్ర విద్యావాచస్పతిశతావధాని కొమ్మూరు సంగమేశ్వరకవిగారిని, కులోద్ధారక కవిశేఖర మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారిని పూలమాలికలతో నలంకరించి, మోటారు శకటముపై బ్యాండు వాద్యములతో బురమెల్ల నూరేగించిన తదుపరి నిర్ణీతప్రవేశమున సభ శ్రీనిరంజనశాస్త్రిగారి విశ్వకర్మధ్వజ పతనముతో నారంభింపబడినది. సుమారు ఆరువందలమంది ప్రతినిధులును అసంఖ్యాకప్రేక్షక మహాశయులును సభనలంకరించిరి. బ్రహ్మశ్రీ అద్దంకి వీరాచార్యులుగారు భగవత్ప్రార్థనా పద్యముల జదివినయనంతరమున ఆహ్వానసంఘ గౌరవాధ్యక్షులును, ఆహ్వానసంఘాధ్యక్షులును సభాధ్యక్షులును పుష్పమాలికలతోడను కరండములతోడను సత్కరింపబడినారు. తరువాత బూర్వపు మ్యునిసిపల్ సంఘ సభ్యులు నాహ్వానసంఘాధ్యక్షులునగు బ్రహ్మశ్రీ గొన్నాభక్తుల బ్రహ్మము ఆచార్యులుగారు శ్రీమత్కులప్రతినిధి మహాశయులకు స్వాగతమొసగుచు తమ సన్మానసంఘాధ్యక్ష పోపన్యాసమును జదివిరి. పిమ్మట డాక్టరు ముగడ సున్నరాజుగారును శ్రీ సంగమేశ్వర కవిగారును అధ్యక్షనియామకులను వరుసగా ప్రతిపాదించియు బలపరచియు మాటలాడి శ్రీవారి గుణగణములను గ్రక్కదించి వారి సంఘసేవను ప్రశంసించిన యనంతరమున శ్రీ గోపాలస్వామి ఆచార్యులుగారు సభ్యుల కరతాళధ్వనులు చెలరేగుచుండ నధ్యక్షపీఠమును స్వీకరించి, మేఘ గంభీర నిస్వనంబున తమ యధ్యక్షపోపన్యాసమును పఠించినారు. అటు పిమ్మట మదరాసు విశ్వవిద్యాలయ సెనేటు ప్రతినిధులును, చెన్నపురి శాసనసభా సభ్యులునగు బ్రహ్మశ్రీ రావుసాహెబు పండితే గానాల రామమూర్తిగారు తాము విద్యా ఉద్యోగముల సౌకర్యమునకును, భూముల నివేశస్థలముల మామూలు దరఖాస్తులమీద నిచ్చుకొరకు నీ రాజధానియందలి విశ్వబ్రాహ్మణులను డిప్రెసుడు క్లాసుల (అనాదిజాతులు) తోపాటుగ భావించి వారికి చేయుచున్నట్లే సౌకర్యముల బ్రసాదించి దొరతనమువారు సాయపడనునని తాము చట్టనిర్మాణ సభయం దుపపాదింపనున్న తీర్మాన మీసభయందు ప్రధానముగా చర్చించి పరిష్కరింప బడవలెననియు, నిది యీ సభయందు తిరస్కరింపబడిన తాము దీనిని చట్టనిర్మాణసభయం దుపపాదింపక యుపసంహరించుకొందు మనియు, నేవేని మార్చులీ సభయందు సూచింపబడిన ప్రతిపాదనము నట్లు సవరింతుమనియు, అట్లుగాక యేదైన ప్రత్యామ్నాయ ప్రణాళిక సూచింపబడిన దీనిని మాని చట్టసభలో దానికే కృషిసల్పెదమనియు ప్రకృతపు తీర్మానమే ఈ సభయం దామోదింపబడవలనను పట్టుదల తమ కెంతమాత్రమును లేదనియు, మనజాతి పేరును నిమ్నజాతుల పట్టికలో చేర్చవలనను పూర్వపు తీర్మానము చాలవరకు సవరణ చేయబడెననియు అణచివేయబడిన జాతులకు దొరతనమువారెట్టి సాయము నొనర్చునాగో యీ జాతీయులకు నట్టి సాయమే చేయవలననియు, నిది జాతియొక్క సముదాయ పరమునగాక అర్థించువారికి మాత్రమే వర్తింపబడునట్లును మార్చబడినదనియు, నింతమాత్రమునకె జాతి ప్రతిష్ఠ యంతరించునని తాము విశ్వసింపజాలుననియు, దీ పరిష్కారమైనను ద్వివిధాభిప్రాయముగ గాక యేకముఖమున నిర్ణయమొనర్చుటే సభవారి కర్తవ్యముగాన చట్టసభయం దుపపాదింపబడ నున్న యా పాపాడనము నుపక్రమించుటకు గా విమర్శించి యేదో యొకవిధమున నిర్ణయమును గావించి సంఘాభ్యుదయమునకు దోడ్పడుడనియు, యీసభయం దీయంశమునుగూర్చిన యేకాభిప్రాయము ప్రకటింపబడనిచో తాము దీనిని చట్టసభయందుపపాదించక నిలిపియుంచెదమనియు హెచ్చరికను జెలుపుచు మాటలాడినారు.

అంత కృష్ణాజిల్లా తిరువూరులోని సబురిజిస్ట్రారువారి కార్యాలయమునందు గుమాస్తాగా బనిచేయుచున్న బ్రహ్మశ్రీ నింగోది వేంకట నరసింహమూర్తిగారు లేచి యిది రాజకీయ సభగాదని ప్రకటింపబడిన నీయంశమును గూర్చి తాము కొంతయధిక్షేపమును దెల్పగలమనిరి. అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసమునందు రాజకీయ విషయముల బ్రస్తావించి యుండిన హేతువునే నిది రాజకీయేతర సభయని ప్రకటింపబడు టెట్లని బ్రహ్మశ్రీ జలదంకి కృష్ణస్వామిశర్మగారు రాక్షేపించినారు. అటుతరువాత శ్రీనరసింహ మూర్తిగారు విషయనిర్ణయ సభలో మాట్లాడు నట్లంగీకరింపబడినది. తరువాత కృష్ణాజిల్లా బెజవాడతాలూకాబోర్డు నామినేటెడు మెంబరును, తదుపాధ్యక్షులునగు బ్రహ్మశ్రీ పెద్దపోలు సూర్యనారాయణ రావుగారు విశ్వబ్రాహ్మణులకు డిప్రెసుడు క్లాసులలో చేర్పించు శాసనసభాతీర్మానము నభ్యంతర పరచుచు మాటలాడిరి. అంత మధ్యాహ్నము 2 గంటలకు మరల సమావేశ మగునట్లు నిర్ణయింపబడి సభ తాత్కాలికముగా నిలుపు చేయబడినది.

మధ్యాహ్నసభాచర్య

సభ్యుల భోజనానంతరమున యథాస్థానమున మరల మధ్యాహ్నము 2 గంటలకు బ్రహ్మశ్రీ పట్నాల గోపాలస్వామి ఆచార్యులుగారి అధ్యక్షతక్రింద మహాసభ సమావేశ మొనర్పబడినది. అపుడు గుంటూరు జిల్లా తెనాలి నివాసులగు బ్రహ్మశ్రీ సర్వసిద్ధి సూర్యనారాయణకవిగారి సభకాహ్వానించుటలో విశేషవ్యయప్రయాసలకులోనైన చీరాల, బాపట్ల, పోన్నూరు విశ్వబ్రాహ్మణులను, సంఘసేవ యొనర్చుచున్న నిష్కామ కర్ములగు పండిత గానాల రామమూర్తిగారిని, ప్రత్యేకముగా బ్రశంసించుచు తాముర చించిన బద్యముల జదివినతదుపరి యీక్రింది తీర్మానములు సభయం దేకగ్రీవముగా నంగీకరింపబడెను.

తీర్మానములు

1. బ్రహ్మశ్రీ పండిత గానాల రామమూర్తి ఎమ్. ఎల్. సి., ఎఫ్. యం. యు. గారికి రావుసాహెబు బిరుదము నను గ్రహించి ఆంధ్ర విశ్వ బ్రాహ్మణ శాఖను గౌరవించిన ప్రభుత్వమువారి కీ సభవారు కృతజ్ఞతాపూర్వక వందనములు నర్పించుచున్నారు. (అధ్యక్షులు.)

2. ఘనతవహించిన శ్రీ జార్జిసార్వభౌముల జన్మదినోత్సవ పట్టప్రదాన పట్టికలో రావుసాహెబు బిరుదము నందిన బ్రహ్మశ్రీ పండిత గానాల రామమూర్తిగారి నీసభ వారెంతయు బహుళీకరించుచున్నారు (అధ్యక్షు పీఠమునుండి.)

3. ఈక్రింది గౌరవబిరుదములు నొసంగుచు నీసభవారీ క్రింది సంఘప్రముఖులను సన్మానించుచున్నారు.

బ్రహ్మశ్రీ శిరోమణి పండిత పట్నాల రామలింగేశ్వర శాస్త్రిగారు, ఉభయభాషాచతురానన బ్రహ్మశ్రీ పట్నాల చిరంజీవి ఆచార్యులుగారు, ముండూరు వీరభద్ర సిద్ధాంతిగారు, కళ్ళ రామమూర్తి సిద్ధాంతిగారు, దైవజ్ఞచక్రవర్తి, పెద్దపోలు సూర్యనారాయణ రావుగారు సాంఘిక సేవానీర చింతాడ నగరేశ్వర స్వామిగారు "సంఘాభిమాని," కాలదారి చిన్నయాచార్యులుగారు, భేషజ్ఞోద్ధి, టి.వి. రాఘవాచార్యులుగారు, సర్వసిద్ధి సూర్యనారాయణ ఆచార్యులుగారు, దంతినాడ సన్యాసి లింగము ఆచార్యులుగారు, ముగడ రామమోహన రాయిగారు, గొత్తి వేంకటాచార్యులుగారు, వినుకొండ నాగలింగము ఆచార్యులుగారు, కట్టాజి గంగాధరాచార్యులుగారు, కడారి శ్రీరాములుగారు, చిత్రశిల్ప కళావిశారద ఉ॥ డాక్టరు ముగడసున్న రాజుగారు, బ. మంగళాపురపు నాగభూషణాచార్యులుగార్ల తీర్మానమంగీకరింపబడినది.

4. మరియు నీక్రింది ప్రముఖుల కీక్రింద గౌరవబిరుదములు నీసభవా రామోదించుచున్నారు.

బ్రహ్మశ్రీ, కొమ్మూరి బాల బ్రహ్మానందదాసుగారు, అభినవలీలాశుక బ్రహ్మశ్రీ బొబ్బిలి కనకాచార్యులుగారు, అండలూరు కాశీపతిగారు, నవీన చిత్రశిల్ప విశారద, ఉ॥ గొన్నాభక్తుల బ్రహ్మము ఆచార్యులుగారు, బ॥ డాక్టరు వరదా బంగారము ఆచార్యులుగారు. తీర్మాన మంగీకరింపబడినది. ఈ సభయందు బ్రహ్మశ్రీ కెళ్ల రామమూర్తి సిద్ధాంతిగారికి "దైవజ్ఞ చక్రవర్తి" బిరుద ప్రదాన మొనర్పబడిన సందర్భమును బురస్కరించుకొని శ్రీ వారికి బ్రహ్మశ్రీ చేబ్రోలు సోమలింగము ఆచార్యులుగారొక సువర్ణపతకమును సభాముఖమున బహూకరించినారు.

ఇష్టాగోష్ఠిసభ

సంఘమునం దమితవాద ప్రతివాదములకు మూలమైన విశ్వబ్రాహ్మణుల దొరతనమువారు డిప్రెసుడు క్లాసుల (అణచివేయబడిన జాతులు) తోపాటు విద్యా ఉద్యోగ సౌకర్యముల కలిగించనున్ననునియు, భూముల నివేశస్థలముల మామూలు దరఖాస్తులమీద నొసంగనుననియు చట్ట నిర్మాణ సభయం దుపపాదింప దలపెట్టబడిన చిత్తు తీర్మానము పై సంపూర్ణవిమర్శన గావించు నవకాశమును గలిగించుట కధ్యక్షు లంతటినుండియు మరల ప్రకటింపబడువరకు సభ బహిరంగము కాదనియు, ఇష్టాగోష్ఠిగను రహస్యముగను యీకార్యక్రమము భావింపబడుననియు వాగ్రుచ్చిరి. అప్పుడు పండిత గానాల రామమూర్తిగారు చట్టసభయం దీ విషయమున తాము ప్రతిపాదింపదలచిన తీర్మానమును వివరించుట కుపక్రమింప నధ్యక్షుల యనుమతిపై నీ విషయ నిర్ధారణసభయం దీక్రింది సూచన ప్రాతిపదికముగా దీనికొనబడవలయునని కోరుచు బ్రహ్మశ్రీ డాక్టరు ముగడ సున్నరాజుగారు దానీక్రిందివిధమున నుపపాదించినారు.

(క) డిప్రెసుడు క్లాసులనగా కేవలము అస్పృశ్యజాతులేకాక హిందూసంఘములోని సాంఘిక రాజకీయములందు వెనుకబడిన జాతులని బంగాళాదొరతనమువారును, యిండియా ప్రభుత్వమువారును చేసిన నిర్ణయమును మదరాసు ప్రభుత్వమువారును అంగీకరించి అట్లు నిర్వచనము నొనర్చుటకును, బొంబాయిప్రభుత్వమువారిపలె మదరాసు దొరతనమువారును డిప్రెసుడుక్లాసుల నికమంచు బ్యాకువర్డు క్లాసులుగా పేరును మార్చుటకును, తదుపరి ఆ కులముల పేరులతో విశ్వబ్రాహ్మణ సంఘమునకుగూడా తాత్కాలికము... అందలి కోరుకొనిన వ్యక్తులకు, ఉద్యోగములు, విద్య భూముల సదుపాయమునకై దొరతనమువారు చేస్పుటకు నట్లొనర్చుటలో యీజాతీయుల బ్రాహ్మణ్యమునకు భంగము రాకుండునట్లును, యీసభవారు దొరతనమువారిని కోరుచున్నారు:—

(ఖ) విశ్వబ్రాహ్మణ సంఘముయొక్క బ్రాహ్మణ మత ప్రతిష్ఠలకు, సాంఘిక గౌరవ మర్యాదలకు భంగములేనివిధమున పై అంశములను సాధించుటకు యీ సభవారు బ్రహ్మశ్రీ రావుసాహెబు పండిత గానాల రామమూర్తిగారిని కోరుచున్నారు.

ఈ యుపపాదనము బ్రహ్మశ్రీ సంగమేశ్వర కవిగారిచే బలపరుపబడిన యనంతరమున, పండిత గానాల రామమూర్తిగారు శాసనసభలో నుపపాదింప దలచిన యీ క్రింది తీర్మానమును సభయం దు జదివినారు:—

"మదరాసు రాజధానియందలి విశ్వబ్రాహ్మణులను యీ క్రింది విషయములందు డిప్రెసుడు క్లాసుల (అణచివేయబడిన జాతులు) తోపాటు భావించి, వారి కిదివరలో చేసిన యేర్పాటులకు భంగము రాకుండ, వీరికిని అట్టిసాయమునే చేయవలెనని యీ సభవారు దొరతనమువారికి సలహా చేయుచున్నారు.

1. పౌర సేవాశాఖయందలి సరాసరి యుద్యోగము లొసగు విషయమున,

2. ఈ క్రింది యంశములందు వయఃపరిమితిని హెచ్చించుటయందు.

అ. సర్వీసు కమీషను పరీక్షలకు హాజరగుటయందు,

ఆ. ఉద్యోగములందు ప్రవేశించుటలో,

3. విద్యాసరుపాయముల విషయమున,

4. ఈ జాతీయులకు మామూలు దరఖాస్తులమీద నివేశనస్థలములను, భూములు నొసగు విషయమున,

5. ఇపుడు దొరతనమువారు తమ లేబరు శాఖద్వారా చేయుచున్న ఉద్ధారక కార్యములయందు తమ ఆర్థికస్థితి చక్కబడుట తోడనే దొరతనమువా రా సాహాయ్యమును విశ్వబ్రాహ్మణ సంఘమునకును, వారి స్థితి చక్కబడువరకు చేస్పుటకును, అట్లొనర్చుటయందు ఖర్చుపడు ద్రవ్యమును ప్రత్యేకముగా మంజూరుచేయుటకును, మరిన్నీ యీ తీర్మానమునందలి యంశముల కోరుచు వ్రాతమూలకముగా దొరతనమువారి నర్థించువారిపట్ల మాత్రమే వర్తింప జేయబడవలయుననియు,

ఇందులకు సంబంధించిన అంశముల ఋజువు పరచుటకు దొరతనమువారి ఆనేక రికార్డుల సాక్ష్యముగ జూపిన తరువాత పండిత రామమూర్తిగారు తామీవిషయమున మహాసభలో నేమియు ప్రసంగించ దలచలేదనియు, నీ సభయందేదే నొక నిర్ణయము గావింపబడుచో దానిప్రకారము వర్తింతుమనియు నుడివిరి. అంత బ్రహ్మశ్రీ సింహాద్రి వెంకటనరసింహమూర్తిగా రుపన్యసింప ననుజ్ఞతులైరి. అట్లు వారుపన్యసించుటకు ముందు బ్రహ్మశ్రీ నెల్లటూరు సోమనాథకవిగారు లేచి శ్రీ నరసింహమూర్తిగారు పంచానపత్రికయొక్క నిజమైన సంపాదకులనియు తద్వారా వారు సంఘమును సేవించుచున్నారనియు వారిని సభ్యులకొరుకపరచిరి. అంత నరసింహమూర్తిగా రుపన్యసించుచు నిపుడు సవరింపబడిన చట్టసభయందలి తీర్మానమునకును బూర్వపు తీర్మానమునకు నంతగా భేదము లేదనియు నిది సంఘమున కనర్థదాయకమనియు నుడివిరి. తరువాత సోమనాథ నెల్లటూరుగా రుపన్యసించుచు నిక నీతీర్మానము నింతకంటె చక్కగా సవరించుటకు వీలులేదనియు శాసనసభా నిబంధనములను మతించి నంతవరకు మార్పు గావింపబడెననియు, సైన నిది సంఘముయొక్క ఆత్మగౌరవమున కంతరాయము కలుగునుగాన యువకులు దీనిని తిరస్కరించనగు ననియు నుడివిరి. అటుతరువాత బ్రహ్మశ్రీ పెద్దపోలు సూర్యనారాయణరావుగారు లేచి ఈ తీర్మానమువలన సంఘమునకు లాభము కలిగినను దీన సంఘముయొక్క ప్రతిష్ఠ యంతరించును, గాన నిది ఆమోదింపబడరాదనియు నుపన్యసించినారు. తదుపరి కొమ్మూరు సంగమేశ్వరకవిగారు లేచి యీతీర్మానమును పండిత రామమూర్తిగారు వదలుకొనినను సహేతుకమైన ప్రతివాదము లేనంతవరకు తాము వదలమనియు, ఇంతవరకు చేయబడిన ప్రతివాదములు తమకు సహేతుకములుగ గన్పట్టని కారణమున ఘనతవహించిన శ్రీ గవర్నరు ప్రభువుగారిని, ప్రధానామాత్యులు గౌరవనీయ శ్రీ బొబ్బిలిరాజావారు మున్నగు నున్నత ప్రభుత్వాధికారుల నాశ్రయించుట మూలమున నీ తీర్మాన విజయమునకు తాము గృషి చేసెదమనియు ఈ సభయందీ విషయము పరిష్కరింపబడుటకు వ్యవధి లేనియెడల నిందొకచిన్న యుపసంఘమును నియమించి వారిచే మదరాసులోని మన సంఘ ప్రముఖులగు రావుబహద్దరు అండి సుందరాచార్యులుగారు బి. ఏ. బి. యల్. పూర్వపు శాసనసభ్యులు ముత్తుమాణిక్యాచార్యులుగారు బి. ఏ. బ్రహ్మశ్రీ కందుకూరి మల్లికార్జునాచార్యులుగారు బి. ఏ. యన్. దొరవేలాచార్యులుగారు బి. ఏ. యన్. అయ్యాకన్నాచార్యులుగారు కోటిపల్లి రామరాజాచార్యులుగారు బి. ఏ. తత్త్వానందస్వాములవారు మున్నగువారిని సమావేశము చేసి వారి యెదుట పండిత రామమూర్తిగారిచే ప్రసంగింపజేసి యటుమీద వారు చేయు తీర్మానము ననుసరించి శాసనసభా తీర్మానమును సవరించ వచ్చునని యు బొబ్బిలి బెబ్బులివోలె గర్జించుచు బసంగించినారు. తరువాత బ్రహ్మశ్రీ వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారు లేచి యీ యాందోళనము విశ్వబ్రాహ్మణ జాతీయ ప్రతిష్ఠకు భంగకరమును సాంప్రదాయమునకు విరుద్ధమును అశాస్త్రీయమునునుచితము అని యుపన్యసించిరి.

సభలో కలకలము

ఆమాటలనె యొక చీటిమీద వ్రాసి తాము సభనుండి వెడలిపోవుచుంటిమని శ్రీనిరంజనశాస్త్రిగారు ను, సూర్యనారాయణ రావుగారును, సభనుండి లేచిపోయిరి. కొంతమంది వారిననుసరించిరి. అప్పుడు పండిత రామమూర్తిగారు లేచి తామీ విషయమునుగూర్చి యిదివరలో నీ ప్రాంతమందు చాలినంత ప్రచారము నొనర్చితిమనియు, దగిన దనుక లాగుటలత్తను రాజనీతికాదనియు, ప్రతివాదమందు వట్టిభయము, నసమానమే తప్ప సారముండినట్టుల తా మిప్పటికిని విశ్వసించుట లేదనియు, సైనను మహాసభా చర్చలయందు బ్రతివారికి సంపూర్ణావకాశ ముండునట్లు తాము సభనుండి నిష్క్రమించుచున్నా మనియు నుడివి సభనుండి వెడలిపోయిరి. తరువాత నధ్యక్షులు మరల సభను బహిరంగ మహాసభగ బ్రచురించినారు. బయట గల చాలామంది మరల సభయందాసీనులైరి.

మహాసభయందలి పరిష్కృత తీర్మానము

అంత బ్రి॥ డాక్టరు ముగడ సున్నరాజుగారు తమ సవరణ తీర్మానము నుపపాదించినారు. ఇది బ్రి॥ బొబ్బిలి కనకాచార్యులుగారిచే బలపరచబడి సభవారిచే నది యంగీకరింపబడినది.

సభాధ్యక్షుల అంతోపన్యాసము

ఈ తీర్మానము మేరకు పండిత రామమూర్తిగారు చిత్తు తీర్మానమును దయారుచేసి శాసనసభా కార్యాలయమువారికి బంపి వారిచే నామోదింపబడిన తర్వాత చట్టసభయందు చర్చింపబడుటకు ముందు పదునేడవ ఆంధ్రరాష్ట్రీయ విశ్వబ్రాహ్మణసభను బ్రహ్మశ్రీ సంగమేశ్వరకవిగారి యాధ్వర్యముక్రింద సమావేశము చేసి యందు మహాజనుల యభిప్రాయమును దెలిసికొననగు నని నుడివి సభాధ్యక్షు లీమహాసభా కార్యక్రమమును ముగించిరి. అధ్యక్షులకును, ప్రేక్షక ప్రతినిధులకును సభయందు వందన సమర్పణము గావింపబడెను.

డాక్టరు వరదా బంగారము ఆచార్యులు,
ఆహ్వాన సంఘ ముఖ్యకార్యదర్శి.

అరుంధతీయులసభ

అఖిలభారత అరుంధతీయ కేంద్రసభ యాజమాన్యమున నొక బహిరంగసభ గత సోమవారము సాయంకాలమున మీ రు సా పేట లో అరుంధతీయుల నివాసస్థలమందు జరుపబడెను. మీర్సాపేట, తిరువళిక్కేణి, పెరంబూరు ప్రాంతములనుండి అరుంధతీయులు పెక్కండ్రు సభకు వచ్చిరి.

శ్రీయుత హెచ్. ఎం. జగన్నాథంగారు సభకు అధ్యక్షత వహించిరి. తమ యుపన్యాసమందు ప్రస్తుత దేశస్థితి గూర్చి మాట్లాడుచు, అరుంధతీయులు తమ స్థితిని బాగుపరుచుకొనుమార్గములను బోధించిరి. అరుంధతీయు లందరును తమపిల్లలను కార్పొరేషను పాఠశాలలకు పంపవలసినదని బోధించిరి.

సభలో కొందరు తమ పిల్లలను పాఠశాలలకు పంపినచో, వారు ప్రతిదినము గడించుచున్న రెండణాలు పోగొట్టు కొనవలసివచ్చు నని ఫిర్యాదు చేసినందున, ఈ విషయము చాలవరకు చర్చింపబడెను. తుదకు వారు తమపిల్లలను పాఠశాలలకు పంపుట కొప్పుకొనిరి. 18 గురు పిల్లలతో కూడిన మొదటి జట్టు ఈ వారములో పాఠశాలలందు చేర్చుకోబడుటకు ఏర్పాటు చేయబడెను.

పిదప, శ్రీయుత సంధూరి చిన్నయ్యగారు మాట్లాడుచు, తిరువళిక్కేణియందు వాలాజారోడ్డులో పోలీసువారికొరకు స్వాధీనపరుచుకోబడిన గృహములకు బదులుగా మరల గృహములను కట్టుకొనుటకు తగిన స్థల మేర్పాటు చేయబడినందుకు ప్రభుత్వమువారికి అరుంధతీయులు కృతజ్ఞత జూపవలసిన దనిరి. శ్రీ పార్థసారథిదేవాలయముయొక్క వోటర్ల జాబితాలో తమ పేర్లు చేర్పబడుటకు శ్రీయుతులు జి. సుబ్బరాయలు, ఇ. రంగయ్య మున్నగు 43 గురు అరుంధతీయులు సదరు దేవాలయముయొక్క సూపర్విజనుబోర్డుపై దావా దాఖలు చేయుటకు గల కారణములను బోధపరచిరి. అరుంధతీయులు ఆరోగ్యకరమగు పరిశుద్ధ జీవితమునకు అలవాటుపడవలసిన దని బోధించిరి.

పిదప శ్రీయుత రాయనూతుల చెంచయ్యగారు మాట్లాడుచు, అరుంధతీయులు త్రాగుడుదురభ్యాసమును విడిచిపెట్టవలసిన దని బోధించిరి. మీర్సాపేటలో అరుంధతీయులు తమ గృహములయొక్క యజమానులచేత వెడలగొట్టబడుటకెల్ల ప్పుడును భయపెట్టబడుచున్నందున తిరువళిక్కేణి సమీపమందు వీరికి గృహములకొరకు తగినస్థల మేర్పాటు చేయబడుటకు అధికారులకు విన్నపము గావింపవలసిన దని సభాధ్యక్షుని గోరెను. అంతటితో సభ ముగిసెను.

తాడేపల్లిగూడెము రైల్వేస్టేషను

తాడేపల్లిగూడెము తాలూకాకు కేంద్రస్థానమనుటవల్లను, వర్తకులకు ముఖ్యతావు అనుటవల్లను జిల్లా కంతటికిని మధ్యస్థముగా నుండుటవల్లను, వర్తకులు, ఉద్యోగస్థులు అనేకులు ప్రతి బండికిని రాకపోకలుగలవు. ఇందు యింటరుతరగతి రెండవతరగతియందు ప్రయాణము చేయువారును చాలమంది గలరు. రైల్వేస్టేషనుయందు బండ్లకు పోవు ఈతరగతుల ప్రయాణీకులు అచ్చట మార్చుండుటకు ప్రత్యేకగదులు లేని కారణమున స్త్రీ పురుషులు చాల యిబ్బందిపడుచున్నారు. రైల్వేఅధికారులును, ఆంధ్రదేశ రైల్వేప్రయాణీకుల సంఘ కార్యదర్శిగారును ఈసంగతుల నెంచి వెంటనే ఈ యిబ్బందిని తొలగించుటకు తగు నేర్పాటుల చేయగలందులకు కోరుచున్నాము. (ఒ. వి.)

పల్నాడుతాలూకా

వర్ణాశ్రమ ధర్మోద్ధారకసంఘ

విశేషాధినివేశ సభావృత్తాంతము

ఈసభ 9-7-33 తేదీన గురిజాలగ్రామములో జరుపబడినది. ఇందు కాతాలూకాలోని 30 గ్రామములనుండి 76 గురు ప్రతినిధులు విచ్చేసిరి. 200 మంది ప్రేక్షకులు దయచేసిరి.

1. గుంటూరుజిల్లా వర్ణాశ్రమధర్మోద్ధారక సంఘకార్యదర్శి బ్రి॥ వేలి వినపాముల లక్ష్మీనరసింహము గారు

ఈసభకు విచ్చేసినప్రముఖులు:—

2. పుల్లాభట్ల పాపాదధానులుగారు - ఘనపాఠి
3. భువనగిరి వెంకటప్పయ్యశాస్త్రులుగారు
4. నారాయణభట్ల సీతారామశాస్త్రులుగారు
5. బాచిమంచి మల్లి కార్జునశాస్త్రులుగారు
6. కానాదిభట్ల వెంకటరామసిద్ధాంతిగారు
7. పిరాట్ల సూర్యనారాయణశాస్త్రులుగారు
8. లంకా గోపాలకృష్ణశాస్త్రులుగారు
9. మటుకూరి గోపాలకృష్ణయ్యగారు
10. ఘటం మాణిక్యశాస్త్రులుగారు
11. రాంపల్లి మహాదేవశాస్త్రులుగారు
12. మూరావస్థుల వెంకటకృష్ణసిద్ధాంతిగారు

మున్నగు మహాశయులు.

ఉ. గం. 7-30 ని. భగవన్నామ సంకీర్తనపూర్వకముగ సభాప్రవేశము జరిగినపిదప నీమహాసభకు నత్తేనపల్లి తాలూకా వర్ణాశ్రమధర్మోద్ధారక సంఘకార్యదర్శులును, దర్క వేదాంతవిశారదులు నగు - బ్ర. వే. ముదిగొండ వేంకటరామశాస్త్రులు గారి నధ్యక్షులుగ నెన్నుకొనిరి.

పిదప బ్రాతఃకాలమహాసభలో గం. 8-30 ని. మొదలు గం. 9-0 ని. వఱకు నేతత్సంఘప్రధాన కార్యదర్శులగు బ్ర. లంకా సాంబశివశాస్త్రులు గారిచే నీతాలూకా వ. ధ. సంఘకార్యక్రమమును గుఱించియు, ప్రస్తుతపు దేశీయాందోళనమును గుఱించియు, నేటి విశేషాధినివేశావశ్యకతనుగుఱించియు, సభ్యులకును, ధర్మాభిముఖ్యము, ధర్మోద్ధరణదీక్షోచణత్వము గలుగులాగున నుపన్యసించిరి.

తదుపరి ఉ. గం. 9-0 ని. మొదలు గం 11-0 ని. పర్యంతము ధర్మస్వరూపమునుగుఱించి సభాధ్యక్షులు మృదుమధురగంభీరభావములతోఁ బండితపామరహృదయార్హ కముగ నుపన్యసించిరి. తిరిగి మధ్యాహ్నము గం. 3-30 ని. మొదలు గం. 4-30 ని. వఱకు భారతీయవిజ్ఞానమును గుఱించి యధ్యక్షులు బహువిధనిదర్శనపద్ధతులతో నుపన్యసించి సభ్యుల జ్ఞానదాబ్ధి నోలలాడించిరి.

ఈ విశేషాధినివేశమహాసభ 29-2-33 తేదిని మాచర్లలో జరిగిన ప్రారంభమహాసభకంటె విశేష ప్రాతినిధ్యము గలది యగుటచే నిశ్చలప్రతినిధులచే నేకగ్రీవముగా నంగీకరింపబడిన 33 గ్గురు కార్యనిర్వాహకసభ్యులచే దిరిగి యీక్రిందివిధముగ నధ్యక్షకార్యదర్శి ప్రభృతిపదాధికారుల నిర్ణయ మేకగ్రీవముగా జరుపబడిది.

1. అధ్యక్షుడు బ్ర. కంభంపాటి సీతారామశాస్త్రి
2. ఉపాధ్యక్షుడు బ్ర. మల్లాది నరసింహమూర్తి బి. ఏ., అడ్వకేటు, గురిజాల.
3. కార్యదర్శి బ్ర. లంకా సాంబశివశాస్త్రులు
4. సహాయకార్యదర్శి బ్ర. దుగ్గరాజు సీతారామయ్య [రావు
5. సహాయకార్యదర్శి బ్ర. రామరాజు వీరేశ్వర
6. కోశాధిపతి శ్రీయుత అత్తలూరి హనుమయ్యశ్రేష్ఠిగార్లు

33 గురు కార్యనిర్వాహక సభ్యులు.

1. 2. 3. 4. 5. 6. పై గనుపఱచిన పదాధికారులు.

7. శ్రీమాన్ పరవస్తు పట్టాభిరామస్వామి, అయ్యవార్లంగారు
8. శిష్టి సత్యనారాయణశాస్త్రులు
9. పుల్లాభట్ల జగన్నాథము
10. భువనగిరి వెంకటప్పయ్యశాస్త్రులు
11. పుల్లాభట్ల పాపాదధానులు
12. కొండపల్లి వెంకటరామయ్య
13. బాచిమంచి మల్లి కార్జునశాస్త్రులు
14. కానాదిభట్ల వెంకటరామసిద్ధాంతి
15. తంగెడ నరసింహారావు
16. జానపాటి పురుషోత్తము
17. దిడుగు సీతాకాంతయ్య
18. రెంటాల వెంకటసీతారామయ్య
19. లంకా వెంకటనారాయణ
20. పిరాట్ల సూర్యనారాయణశాస్త్రులు
21. లంకా గోపాలకృష్ణశాస్త్రులు
22. కొనకంచి శంకరయ్య
23. సాగి వెంకయ్య
24. పందిరి శ్రీరాములు
25. గుండాల వెంకటనారాయణ
26. పిన్నెలి వెంకటప్పయ్యగారు
27. మటుకూరి గోపాలకృష్ణయ్య
28. కురువేటి సుబ్బయ్య
29. ఘటం మాణిక్యశాస్త్రులు
30. దివాకరుని సుందరరామయ్య
31. రాంపల్లి మహాదేవశాస్త్రులు
32. వెంపటి వీరరాఘవయ్య
33. మూరావస్థుల వెంకటకృష్ణసిద్ధాంతిగార్లు

నేటివఱ కీతాలూకాలో నేర్పడిన ...70... గ్రామసంఘములు 2950 మంది సభ్యులుగాక ఈముప్పదిమంగ్గురు కార్యనిర్వాహక సభ్యులు శేషించిన యన్నిగ్రామములలో గ్రామసంఘముల స్థాపించి సభ్యుల జేర్చి యావచ్ఛక్తి ప్రచారము చేయుటకు నిర్ణీతులై బద్ధకంకణులైరి.

జెంపులు, పచ్చలు, పొదిగిన నగలు వగైరాలకు

వీకంసి చబిల్‌దాస్ అండ్ సన్సు

సీనుకమలములు, నగల వర్తకులు.

112, 113 చైనాబజారు, మద్రాసు. 1

సబ్ ఏజంట్లు కావలెను

మదరాసు రాజధానిలోను, సైజాము రాష్ట్రమందును, మైసూరు రాష్ట్రమందును, నాగపూరు సున్నం డబ్బాలు అమ్ము కొనుటకు ప్రతి జిల్లాకును సబ్ యేజంట్లు కావలెను.

వలయువారు:— రాధాకృష్ణా & కో సోల్ యేజెంట్సు, నాగపూరు సెంట్రల్ ప్రావిన్సు లైమ్‌ఫాక్టరీలు, యేలూరు, పశ్చిమగోదావరి జిల్లా అని వ్రాయవలెను.

కృష్ణా, గుంటూరు పశ్చిమగోదావరి జిల్లాలకు సబ్ యేజన్సీ తుల